విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

రైలు ప్రమాద మృతులకు రూ.50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు

విశాలాంధ్ర - విశాఖ: విజయనగరం జిల్లా కంటకాపల్లి రైలు ప్రమాద మృతులకు కేంద్ర ప్రభుత్వం 50 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు డిమాండ్ చేశారు. రైలు ప్రమాద మృతులకు ఆర్టీసీ కాంప్లెక్స్ గురజాడ విగ్రహం వద్ద సోమవారం సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో అశ్రు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, 10 లక్షల రూపాయల నష్టపరిహారం అందజేయాలని, మృతుల కుటుంబాలకు రైల్వేలో ఉద్యోగం ఇవ్వాలని, కేంద్ర రైల్వే మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదంపై జ్యూడిషియల్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రైల్వే శాఖ నిర్లక్ష్యం కారణంగా ప్రమాదం జరిగిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ విమల, రెహమాన్, అచ్యుతరావు, చంద్రశేఖర్, క్షేత్రపాల్, రాంబాబు, నాయకులు బేగం, దేవుడమ్మ, జయ, వనజాక్షి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి : విజయనగరం జిల్లా అలమండ - కంటకాపల్లి రైల్వే స్టేషన్ల మధ్య జరిగిన ప్రమాదంలో బాధితులను కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు అన్ని విధాలుగా ఆదుకోవాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సాయంత్రం గోపాలపట్నం రైల్వే స్టేషన్ వద్ద సీపీఐ అధ్వర్యంలో మృతులకు కొవ్వొత్తులతో నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సీపీఐ జిల్లా నాయకులు ఆర్.శ్రీనివాస్, వై.రాంబాబు మాట్లాడుతూ రైల్వేలో కవచ్ వ్యవస్థ (ఆటో మేటిక్ బ్రేకింగ్ సిస్టమ్) కోట్లాది రూపాయలతో తీసుకొచ్చామన్న రైల్వే మంత్రి, ఈ తరహా ప్రమాదాలకు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. ఎన్ని సాంకేతికతలు వచ్చినా ప్రభుత్వాల వైఫల్యాలు, రైల్వే సిబ్బంది నిర్లక్ష్యం వలన తరుచు ప్రమాదాలు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ఈ ప్రమాదంలో చనిపోయిన మృతుల కుటుంబాల్లో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, అలాగే క్షతగాత్రులకు మెరుగైన వైద్య సదు పాయాలు కల్పించి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు అన్నపూర్ణ, దుర్గ రావు, కె.రామారావు, శ్రీరామ్, పరశురామ్, అరుణ, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర - మల్కాపురం: పోలీస్ అమరవీరుల వారోత్స వాల్లో భాగంగా సోమవారం పారిశ్రామిక ప్రాంతం పరిధి 61వ వార్డు ప్రకాష్ నగర్ హైస్కూల్‌లో వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సీఐ జి.డి.బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీలో గెలుపొందిన వారికి కమిషనర్ చైతన్య చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బందితోపాటు మల్కాపురం పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హమాలీల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: గిరిజన సహకార సంస్థలో సుమారు 30 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న హమాలీల సమ స్యలు పరిష్కరించాలని హమాలీల సంఘం మండల అధ్యక్షుడు బి.బలరాం డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బస్సు యాత్రలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో సోమవారం పర్యటించిన ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌చార్జ్ వైవి సుబ్బారెడ్డిని స్థానిక హమాలీలు కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేసినట్టు తెలిపారు. జీసీసీకి అటు సివిల్ సప్లైకు రేషన్ ఎగుమతి, దిగుమతులు చేస్తున్నామని కనీస వేతనం రూ.23 వేలు నుండి రూ.26 వేలు ఇవ్వాలని, నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేసినట్టు తెలిపారు.

ఎడ్యుకేషనల్ ఎచీవ్‌మెంటు సర్వేపై శిక్షణ

విశాలాంధ్ర - పాయకరావుపేట: వచ్చే నెలలో నిర్వహించబోయే ఎడ్యుకేషనల్ ఎచీవ్ మెంటు సర్వేపై ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యా యులకు స్థానిక శ్రీ ప్రకాష్ విద్యాసంస్థలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా 3,6,9 తరగతులు చదివే విద్యార్థులకు ఎస్ఈఏఎస్ పరీక్ష నిర్వహి స్తారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు పి.జాన్ ప్రసాద్, జి.రమేష్‌బాబు, హెచ్ఎం ప్రసాద్, రిసోర్స్ పర్సన్ సీహెచ్ఎన్ దొర తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సాధికార యాత్ర ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర - వి.మాడుగుల: నవంబర్ 2న నిర్వహిం చనున్న సామాజిక సాధికార యాత్ర కార్యక్ర మంలో భాగంగా ఘాట్ రోడ్డు నుండి పాడేరు వెళ్ళే ఖాళీ స్థలంలో బహిరంగ సభ నిర్వహిం చనున్నారు. సభకు సంబంధించిన ఏర్పాట్లను ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పరిశీలించారు. అయన వెంట ఎంపీపీ పెదబాబు, ఉపాధ్యక్షులు టి.వెంకటరాజారాం, కొత్తపల్లి శ్రీనివాసరావు, బమ్మిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంతో ఉజ్వల భవిష్యత్

విశాలాంధ్ర - నక్కపల్లి: ప్రతీ ఒక్కరూ విద్యార్థి దశ నుండే వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకోవాలని ప్రముఖ న్యాయవాది, మోటివేషన్ స్పీకర్ ఎం.ఎ.రజాక్ అన్నారు. సోమవారం మండలంలో పెదబోదుగల్లం హైస్కూలులో విద్యార్థులకు హెచ్.ఎం సి.హెచ్.సత్యనారాయణ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ ఓటమి నుండి ఎలా బయటపడాలి, విజయంవైపు ఎలా ప్రయాణించాలి అనే ఎన్నో ఉదాహరణలతో వివరించారు. ఓటమి చెందడం నిజమైన ఓటమికాదని, అసలు ప్రయత్నించక పోవడమే నిజమైన ఓటమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఎస్.ఫల్గుణరావు, ఎ.వి.ఎల్.ఎన్.కుమారి, రమేష్ బాబు, చిన్నారావు, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

విమానాశ్రయంలో సీఎం జగన్‌కు స్వాగతం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖ పట్నం/గోపాలపట్నం: విజయనగరం కంటకాపల్లి వద్ద ఆదివారం రాత్రి జరిగిన రైలు ప్రమాద ప్రాంతానికి వెళ్లనున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మధ్యాహ్నం గం.1.16 ని.లకు ప్రత్యేక విమానంలో విశాఖ విమానాశ్రయంకు చేరుకున్నారు. ఎయిర్ పోర్ట్‌లో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా కలెక్టర్ డా ఏ మల్లికార్జున, నగర పోలీస్ కమిషనర్ డా. ఎ.రవి శంకర్, జీవిఎంసి కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ, పార్లమెంటు సభ్యులు ఎంవీవీ వి.సత్యనారాయణ, బి.సత్యవతి, డిసిసిబి చైర్మన్ కోలా గురువులు, శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస రావు, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, తహశీల్దార్ జయ, పోలీసులు, ఎయిర్ పోర్ట్ అధికారులు తదితరులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. ముఖ్య మంత్రితోపాటు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ విచ్చేశారు. సీఎంఓ అదనపు కార్యదర్శి కె.ధనుంజయరెడ్డి వున్నారు.

భూముల రీ సర్వే డేటా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: భూముల రీసర్వే డేటాను వేగంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని సబ్ కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, సర్వే అధికారులతో భూ సర్వే, మ్యుటేషన్లు, చెట్లు కటింగ్ అనుమతులు, అసైన్డ్‌మెంట్ భూములకు డి.ఫారం పట్టాలు పంపిణీ, ఓటరు జాబితా తయారీ, కొత్త ఓటర్ల నమోదు, మృతి చెందిన ఓటర్ల తొలగింపు ప్రక్రియపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ హక్కు పత్రాల ఈకేవైసీ నిర్ధిష్టమైన గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేసారు. నవంబరు 4, 5, డిసెంబరు 2, 3 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు నిర్వహించి కొత్త ఓటర్లను నమోదు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, పాడేరు ఇన్చార్జి సబ్ కలెక్టర్ వి.అభిషేక్, రంపచోడవం సబ్ కలెక్టర్ శుభం బన్సల్, సర్వే సహాయ సంచాలకులు వై.మోహనరావు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలం కోరాడ గ్రామంలో క్రిస్టియన్ వెల్ఫేర్ క్లబ్, కారుణ్య క్యాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై ప్రజా అవగాహన ర్యాలీ జరిగింది. కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జంగం జోషి, విజయనగరం గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు గెద్దా చిరంజీవి ర్యాలీని నిర్వహించారు. అనంతరం బృందా హాస్పటల్ వారి సహకారంతో పవర్ ప్రజెంటేషన్ ద్వారా వ్యాధి సంభవించ కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధితో ఉన్న వారి విజువల్స్ ద్వారా మహిళలకు అవగాహన కల్పించారు. క్యాన్సర్ సంభవించిన వ్యక్తులకు కారుణ్య క్యాన్సర్ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా వైద్యం అందిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సచివాలయం కార్యదర్శి శ్రీనివాసరావు, సిడబ్ల్యుసి అధ్యక్షులు కొదా పద్మ కుమార్, కార్యదర్శి ఎస్‌విపిడి ప్రభాకర్, కోశాధికారి అబ్రహం, మండల మైనారిటీ కో ఆప్షన్ మెంబర్ దున్న అబ్రహం, మహిళలు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ మహత్తర పోరాటాలు

విశాలాంధ్ర - విశాఖ : దేశంలో మహత్తర పోరాటాలు నడిపిన చరిత్ర ఏఐటీయూసీకే దక్కుతుందని ఏఐటీ యూసీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు జి.వామ నమూర్తి అన్నారు. ఏఐటీయూసీ 104 వ్యవస్థాపక దినోత్సవాన్ని అక్కయ్యపాలెం 80 ఫీట్ రోడ్ శ్రీనివాస్ నగర్ ఆటో స్టాండ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బ్యాంకుల జాతీయకరణ, ప్రభుత్వ రంగ సంస్థల స్థాపనకు, కార్మిక చట్టాలు, పని గంటలు పోరాడి సాధించుకున్నామని అన్నారు. వాటిని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా నిరుద్యోగ యువతీ యువకులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పడాల గోవింద మాట్లాడుతూ ఆటో అండ్ మోటార్ కార్మికులకు సమగ్ర సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రావి కృష్ణ, కాంద్రేకుల రాము, వై వెంకట్, కేలం శివ, హెచ్ శేఖర్, జై గణేష్ కుమార్, ఏ.శంకర్, కోటి ఈశ్వరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అరకు అందాలకు వన్నె తెస్తున్న వలిసెల సొగసులు

విశాలాంధ్ర - అరకులోయ: ప్రముఖ పర్యాటక కేంద్రమైన అందాల అరకులోయలో వలిసె పువ్వు అందాలు పర్యాటకులను కనువిందు చేస్తున్నాయి. ఈ సీజన్లో గిరి రైతులు వాణిజ్యసాగుగా పండించే వలిసె పూల తోటలు అరకు లోయ అందాలకు ఎంతగానో వన్నె తెస్తు న్నాయి. ప్రకృతి సహజసిద్ధంగా వెలసిన అందాలకు వలిసెలకు సొగసులు తోడవడంతో అరకులోయ మరింత ఆకర్షణీ యంగా కనిపిస్తుంది. అరకు సందర్శనకు తరలి వచ్చే పర్యాటకులు సరికొత్త అందాలను తిలకించి అబ్బుర పడుతున్నారు. పసుపు చీర కట్టిన పడతిల ఎటు చూసినా పసుపువచ్చని వలిసె పూలతోటలు చూడచక్కగా కనిపించడంతో పర్యాటకులు ఆహ్లాదభరితుల వుతున్నారు. రహదారికి ఇరువైపులా ఉన్న వలిసే పూలతోటలో ఫోటోలు దిగుతూ సెల్ఫీలు తీసుకుంటూ ఆనందంగా గడుపుతున్నారు. కాగా వలిసె పూలతోటలు గిరి రైతుల ఆర్థిక అభివృద్ధికి దోహదపడటమే కాకుండా అరకులోయ అందాలకు సరికొత్త హంగులు అద్దుతున్నాయి. అటు రైతులకు ఆర్థిక బాట వేస్తూ ఇటు వరకు అందాలకు కొత్త వన్నెలు తెస్తూ పర్యాటకులను మైమరపిస్తు వలిసెపూల తోటలు బహుళ ప్రయోజనాలు కలిగిస్తున్నాయి. అరకు అందాలను వీక్షించాలంటే నవంబర్, డిసెంబర్ మాసాలలో తప్పనిసరిగా పర్యటించాలని పలు ప్రాంతాల నుండి వచ్చిన పర్యాటకులు చెప్పుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా డిసెంబర్ ప్రథమార్ధం వరకు మాత్రమే వలిసెపూల సొగసులు పర్యాటకులకు కనువిందు చేయనున్నాయి. దీనిని పర్యాటక భాషలో ఎల్లో గార్డెన్‌గా పిలుస్తుంటారు. ఈ అపురూప సుందర దృశ్యాలను తమ కెమెరాలలో బంధిస్తున్నారు.

లంకెలపాలెంలో అనధికార నిర్మాణం

చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది

విశాలాంధ్ర - పరవాడ: జీవీఎంసీ 85వ వార్డు పరిధి లంకెలపాలెంలో అక్రమ నిర్మాణాల జోరు కొనసా గు తోంది. జాతీయ రహదారి పక్కన ప్రభుత్వ మద్యం దుకాణం సమీపంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మా ణదారులు ఓ రేకుల షెడ్డును శరవేగంగా జరుపు తున్నారు. అడ్డుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ సిబ్బంది పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఫిర్యాదు చేసినప్పటికీ సంబంధిత సచివాలయ ప్లానింగ్ సిబ్బంది పట్టిం చుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా జీవీఎంసీ పరిధిలో ఏ నిర్మాణం చేపట్టాల న్నా పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులు తప్ప నిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. తద్వారా ప్రభుత్వానికి ఆదాయం కూడా సమకూరుతుంది. కానీ టౌన్ ప్లానింగ్ అనుమతులు ఖర్చుతో కూడుకున్న పని కావ డంతో అక్రమ నిర్మాణదారులు సచివాలయ సిబ్బందికి చేతులు తడిపి తమ పనిని కాస్త కొనసాగిస్తున్నారు. బహిరంగంగానే జరుగుతున్న అనుమతుల్లేని ఈ అక్రమ నిర్మాణం విషయం ప్రస్తుతం చర్చనీ యాంశంగా మారింది. నిర్మాణాన్ని అడ్డుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం కూడా అనేక విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

గుర్తింపు పాఠశాలలు ప్రభుత్వ ఆదేశాలు పాటించాల్సిందే...

విశాలాంధ్ర - గాజువాక సిటీ: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన పాఠశాలలు విద్యా శాఖ నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాల్సిందేనని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఏపిఎస్సిపిసిఆర్)సభ్యులు గొండు సీతారాం అన్నారు. సోమవారం విశాఖ ఉక్కునగరంలో పర్య టించిన ఆయన ఆయన డిల్లీ పబ్లిక్ స్కూల్‌లో అమ లౌతున్న బాలల హక్కుల పరిరక్షణ, విధి విధానాలపై ఆరా తీశా రు. విద్యార్థులు స్కూళ్ళకు రావడంలో రెండు నుండి ఐదు నిముషాలు ఆలస్యమైనా తిరిగి వారిని ఇంటికి పంపించి వేస్తున్నట్టు విద్యార్థులు కమిషన్ దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. ఫీజులు చెల్లి ంచడంలో కొద్ది పాటి ఆలస్యం జరిగిందన్న కారణంతో అపరాధ రుసుములతో పాటు విద్యార్థులను ఎండలో నిలబెట్టడం, విద్యార్థులు పరీక్షల సమయంలో మొదటి పీరియడ్లో పరీక్ష వ్రాసి అనారోగ్యంగా ఉండి వైద్యం నిమిత్తం ఆసుపత్రికి వెళితే వ్రాసిన మొదటి పరీక్ష రద్దు చేయడం, మళ్లీ ఈ పరీక్ష వ్రాయాలని ఒత్తిడి తేవడం తదితర ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. గాజువాక మండల విద్యా శాఖాధికారి విశ్వనాధ్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతా రాం సూచించిన ప్రతీ అంశాన్ని, ప్రభుత్వ ఆదేశాలు అమలు జరిగేలా అన్ని యాజమాన్యాల పాఠ శాలలకు ముందస్తు నోటీసులు జారీ చేసేందుకు సిద్ధంగా ఉన్నా మని అన్నారు. గాజువాక ఎంఈఓ 2 సునీత, చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ నీలవేణి, పి.ఓ.ఐ.సి.మమత, స్టీల్ ప్లాంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీని వాస రావు, ఎస్.డిల్లీ, బి.సంతోష్ కుమార్, పి.శేఖర్, స్కూల్ తల్లిదండ్రుల అసోసియేషన్ ప్రతినిధులు ఫణి కుమార్, సత్యన్నారాయణ, జగ్గిపోతుల మోహన్ కుమార్, మహిళా సంరక్షణ కార్యదర్శులు తదితరులున్నారు.

వీధి విక్రయదారుల చట్టం అమలులో జీవీఎంసీ విఫలం

విశాలాంధ్ర - విశాఖ: వీధి విక్రయదారుల చట్టం అమలులో జీవీఎంసీ యంత్రాంగం విఫలమైందని ఆంధ్రప్రదేశ్ వీధి విక్రయ దారుల కార్మిక ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెడ్డు వెంకటేశ్వరరావు విమర్శించారు. ఏఐటీయూసీ 104 వ్యవస్థాపక దినోత్సవం విశాఖ జిల్లా సమితి కన్వీనర్ చింతపల్లి పద్మరాజు, కో కన్వీనర్ భీంపల్లి రాము అధ్యక్షతన ఆర్టీసీ కాంప్లెక్స్ ద్వారకా బస్టాండ్ ఫుట్ పాత్ ఆనుకుని ఉన్న వీధి విక్రయదారుల వద్ద, శ్రీనగర్ పెట్రోల్ బంక్ వద్ద సోమవారం జరిగింది. ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెడ్డు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వీధి విక్రయదారుల చట్టాన్ని అమలు చేయవలసిన జీవీఎంసీ అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. జీవీఎంసీ పరిధిలో రెండు లక్షల మంది ఉన్న వీధి విక్రయదారులకు ఆన్ లైన్ చేసి ఫోటో గుర్తింపు కార్డులు, వెండింగ్ సర్టిఫికెట్స్, ప్రధాన జంక్షన్లలో హాకర్ జోన్లు కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘాల నాయకులు జగన్, నరసింహ మూర్తి, నంగిన శ్రీనివాసరావు, ఆర్.రామకృష్ణ డి.రాము, పి.ప్రసాద్, రాజు వీధి విక్రయదారులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ పతాకావిష్కరణ

విశాలాంధ్ర - విశాఖ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీగా పెంచిన పెట్రోల్, డీజిల్, నిత్యావసర ధరలు తగ్గించాలని, కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చడాన్ని కార్మికులు వ్యతిరేకించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పడాల గోవింద్ అన్నారు. విశాఖ జిల్లా తూర్పు నియోజకవర్గం మద్దిలపాలెం కృష్ణా కాలేజ్ రోడ్‌లో ఉన్న ఏఐటీయూసీ కార్యాలయం వద్ద ఏఐటీ యూసీ పతాకాన్ని ఆవిష్కరించిన అనం తరం ఆయన మాట్లాడారు. మోటారు వాహన రంగంపై జరిమానాల పేరుతో విధిస్తున్న జీవో నెంబర్లు రద్దు చేసే వరకు పోరాటాలకు కార్మికులు సిద్ధంగా ఉండా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యులు ఎన్.మధు రెడ్డి, రామ్ మోహన్, లోవరాజు, నంద, నాగు, వై.ఆర్.కె. రెడ్డి, రూప్తి, వాసు తదితరులు పాల్గొన్నారు.

అవినీతి అసమర్థతకు ఆద్యుడు మంత్రి అమర్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: అవినీతి అక్ర మాలకు అనకాపల్లి నియోజకవర్గంలో భూదందాలు ఊసరవెల్లి రాజకీయాల్లో ఆద్యుడు ఉత్తరాంధ్రలో ఆరితేరిన గనులను దోచుకుంటున్న ఘనుడు గుడివాడ అమర్నాథ్ అని టీడీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజమండ్రి సెంట్రల్ జైల్లో అనకాపల్లి జిల్లాలో పేదలకు పంపిణీ చేసిన ఇళ్ల పట్టాల భూ పంపిణీలో రైతుల నుండి తక్కువ ధరకు తీసుకొని ప్రభుత్వానికి అమ్మి కోట్లాది రూపాయలు దోచుకున్న డబ్బునంత ముక్కిపిండి వసూలు చేయడానికి, విస్సన్నపేట భూముల్లో మీ అవినీతి అక్రమాలు బయటపెట్టి అదే సిఐడి చేత కేసులు పెట్టించి అదే రాజమండ్రి జైల్లో సురక్షితంగా భద్రత కల్పించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఉత్తరాంధ్రను ఉద్ధరిస్తామని చెప్పి గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సు పెట్టి 13 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని యువతకు 6 లక్షల ఉద్యోగాలు వస్తాయని మాయ మాటలు చెప్పి నిరుద్యోగ యువతకు ఆశలు కల్పించి వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. అమర్నాథ్‌కు ఆరాటమే తప్ప ప్రభుత్వంతో పోరాడి జిల్లాలో షుగర్ ఫ్యాక్టరీలను కనీసం తెరిపించలేని పనికిమాలిన మంత్రిగా ఉన్నారన్నారు. సమావేశంలో మల్ల శివన్నారాయణ, సూరే సతీష్, గణాల విష్ణు, చౌదరి, కోట్ని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రహదారి సమస్య పరిష్కరించాలి



విశాలాంధ్ర - అనంతగిరి: పల్లెల్లో నెలకొన్న రోడ్డు సమస్యలను ప్రభుత్వం పట్టించుకోనే దాఖలాలు లేకపో వడంతో ఆయా గ్రామాల గిరిజన ప్రజలు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా శ్రమదానంతో రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్న దృశ్యాలు గిరిజన ప్రాంతంలో దర్శనం ఇస్తున్నాయి. అల్లూరి సీతా రామరాజు జిల్లా అనంతగిరి మండలం మారుమూల కివర్ల పంచాయతీ కోడల్లి, పెద్దకోట పంచాయతీ పెద్దబయలు గ్రామాలకు అనుకొని ఉన్న జలపాతాలలో సందర్శించే పర్యాటకులు స్థానిక ప్రజలు రాకపోకలు సాగించే రోడ్డు మార్గం కోతకు గురైంది. దీంతో గిరిజనులు నడుం బిగించి శ్రమదానంతో పనులు చేపడుతున్నామని ఈశ్వరరావు, అప్పలనాయుడు, బుజ్జిబాబు, రాంబాబు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే తారు రోడ్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

కొనసాగుతున్న టీడీపీ రిలే నిరాహార దీక్షలు



విశాలాంధ్ర - పెదగంట్యాడ: నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ కార్యాలయంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు 43 రోజులుగా కొనసాగుతున్నాయి. దీక్షలో కార్పొరేటర్ పులి లక్ష్మిబాయితో పాటు విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి, 75వ వార్డు అధ్యక్షులు నమ్మి అప్పారావు, ప్రధాన కార్యదర్శి దొమ్మేటి పెరుమాళ్, శ్రీముసిరి శ్రీనివాసరావు, ములకలపల్లి పెంటయ్య, అండి బోయిన రాము నాయుడు, పెద్దాడ సోమినాయుడు, ఎల్లంకి రమణ, సన్యాసమ్మ, సరోజినీ, మొల్లి రమణ, మొల్లి అప్పారావు, మొల్లి సోము నాయుడు, బొంగు రాజు, పులి శ్రీరాము రెడ్డి, బత్తిన పెంటయ్య మొల్లి రమణ (అక్తర్) తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలో ధర్మవరం గ్రామంలో రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. స్థానిక ఎస్సై పొన్నాడ ప్రసాదరావు అందించిన వివరాల ప్రకారం ధర్మవరం గ్రామంలో జాతీయ రహదారిపై గంట్యాడ తాతబ్బాయి(50) రోడ్డు దాటుతున్న సమయంలో వ్యాన్ ఢీకొట్టడం జరిగింది. దీంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

అంతర్జాతీయ స్కేటింగ్ విన్నర్ దినేష్

విశాలాంధ్ర - ఆనంద పురం: చైనాలో జరిగిన అంతర్జాతీయ రోలర్ స్కేటింగ్ షేర్స్ విభాగంలో వెల్లంకి గ్రామానికి చెందిన గొలగాని సురేష్ సిల్వర్ మెడల్ గెలుచుకున్నాడు. సుమారు పది దేశాల నుండి వచ్చిన క్రీడాకారులపై తన ప్రతిభను కనబరిచి ఈ ఘన విజయం సాధించాడు. ముందుగా జిల్లా స్థాయిలో సుమారు 50 మెడల్స్, నేషనల్ స్థాయిలో ఐదు గోల్డ్ మెడల్స్ పొందాడు. సుమారు 8 సంవత్సరాల కష్టానికి ప్రతిఫలంగా ఈ విజయం సంకేతం అని తన ఇండియా కోచ్ సత్యం తెలిపారు. తన కొడుకు మెడల్ సంపాదించడం పట్ల దినేష్ తండ్రి శ్రీనివాసరావు ఆనందానికి అవధులు లేవు. దినేష్‌కు ఏపీ కోచ్ చిట్టిబాబు, స్కూల్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి, స్కూల్ యజమాన్యం కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

ఇళ్లు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ స్థలం ఇవ్వాలి

విశాలాంధ్ర - సింహాచలం: గ్రేటర్ విశాఖ 98వ వార్డ్ కార్పొరేటర్ పిసిని వరాహ నరసింహం, విశాఖ పార్లమెంటరీ టీడీపీ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ ఆధ్వర్యంలో సింహాచలం జంక్షన్ నుండి అడివివరం వరకు ఉన్న బీఆర్టీఎస్ బాధితులు జేసీ విశ్వనాథ్‌కు వినతి అందించారు. పూర్తిగా ఇళ్లు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ స్థలం వెంటనే ఇవ్వాలని, బీఆర్టీఎస్ కారిడార్ వల్ల ప్రభావితమైన గృహాలు పున:నిర్మిం చుకునేందుకు జీవీఎంసీ, దేవస్థానం నుండి అనుమతి లేఖ ఇప్పించాలన్నారు. బీఆర్టీఎస్ రోడ్ కాకుండా రెండు రోడ్లుగా వేసి మధ్య లో డివైడర్ పెట్టాలని వినతిలో కోరారు. కార్యక్రమ ంలో 98వ వార్డ్ టీడీపీ అధ్యక్షుడు పంచదార్ల శ్రీని వాస్, ఇజ్జరోతు సత్యారావు, లండ సూరిబాబు, బం దం సూరిబాబు, బీఆర్టీఎస్ బాధితులు పాల్గొన్నారు.

సొంత నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం

విశాలాంధ్ర - డుంబ్రిగూడ: సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టే కాంట్రాక్టర్ పూర్తిస్థాయిలో చేపట్టకుండా అసంపూర్తిగా వదిలేయడంతో గ్రామస్తులు చందాలు వేసుకొని వీధి రోడ్డు నిర్మాణ పనులు చేసుకున్న వైనం. మండలంలోని సొవ్వ పంచాయతీ పరిధిలో ఉన్న గొవ్వులవలస గ్రామానికి 250 మీటర్లు సిసి రోడ్డు మంజూరు అయిందని, అయితే రోడ్డు నిర్మాణ గుత్తేదారుడు కేవలం 70 మీటర్ల వరకే సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టి 180 మీటర్‌ల వీధి రోడ్డును అసంపూర్తిగా వదిలేసారని ఆ గ్రామ గిరిజనులు చెప్పారు. ఈ విషయంపై ఆరా తీస్తే కాంట్రాక్టర్ ఇంజనీర్ అధికారులు కుమ్మక్కై 250 మీటర్ల సీసీ రోడ్డుకు సంబంధించి నిధులను మింగేసారని ఆ గ్రామస్తులు ఆరోపించారు. విషయంపై మండల స్థాయి అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినప్పటికీ ఫలితం లేదన్నారు. చేసేది లేక తాము చందాలు వేసుకుని నిర్మాణ పనులు సాగిస్తున్నట్టు తెలిపారు.

ANDHRA UNIVERSITY - VISAKHAPATNAM - 530 003
Limited Recruitment Notification for SC, ST Backlog Vacancies
(Notification No.1/AU/Backlog-SC/ST/2023, Dt. 30.10.2023)
Applications in the prescribed format are invited online for the following cadres of SC ST Backlog Vacancies for various departments on direct recruitment basis.

Cadre	SC	ST	Total
Assistant Professor	1	0	1
Associate Professor	2	4	6

The detailed Information of the above posts relating to qualification, experience, pay scales, reservation, link for submission of filled-in online application etc., can be obtained from the University website: www.andhrauniversity.edu.in (or) https://recruitments.universities.ap.gov.in
The last date for submission of online application is **05:00 PM on 20.11.2023.** The last date for the submission of hardcopy of application along with the self-attested relevant documents is **05:00 PM on 27.11.2023.**
NOTE: 1) The above notification is issued in consonance with the directions given by a Division Bench of Hon'ble High Court of Andhra Pradesh in W.A.No.214; 251; 264; 267; 268; 272; 276; 277; 279; 282; 413 and 452 of 2021, dated 11.07.2023 vide common order and subject to result of SLPs pending adjudication by Hon'ble Supreme Court against the said common orders. 2) The University reserves the right to fill or not to fill any of the post(s) without giving any reason whatsoever.
Date:30-10-2023 Sd/- Registrar

ANDHRA UNIVERSITY - VISAKHAPATNAM - 530 003
RECRUITMENT NOTIFICATION
Recruitment Notification for Professor positions for Regular vacancies
(Employment Notification No. 4/AU/Professor/Regular/2023, Dt. 30.10.2023)
Applications in the prescribed format are invited online for the following Regular Vacancies of teaching positions for various Departments on direct recruitment basis.
Professors - 85:- OC- 35; SC- 12, ST- 06; BC (A)- 7; BC (B)-08; BC (C)-01; BC (D)-05; BC (E)-03; EWS-08.
The detailed information of the above posts relating to qualification, experience, pay scales, reservation, link for submission of filled-in online application etc., can be obtained from the University website: www.andhrauniversity.edu.in. (or) https://recruitments.universities.ap.gov.in
The last date for submission of online application is **05:00 PM on 20.11.2023.** The last date for the submission of hardcopy of application along with the self-attested relevant documents is **05:00 PM on 27.11.2023.**
NOTE: 1. The above notification is issued in consonance with the directions given by a Division Bench of Hon'ble High Court of Andhra Pradesh in W.A.No.214; 251; 264; 267; 268 272, 276, 277, 279, 282, 413 and 452 of 2021, dated. 11.07.2023 vide common order and subject to result of SLPs pending adjudication by Hon'ble Supreme Court against the said common orders. **2.** The University reserves the right to fill or not to fill any of the post(s) without giving any reason whatsoever.
Date:30-10-2023 Sd/- Registrar

ANDHRA UNIVERSITY - VISAKHAPATNAM - 530 003
RECRUITMENT NOTIFICATION
Recruitment notification for Assistant Professor positions for BC Backlog and Regular Vacancies
(Employment Notification No. 2/AU/Assistant Professor/Backlog-BC & Regular/2023, Dt. 30.10.2023)
PART-A (BC Backlog): Applications in the prescribed format are invited online for the following cadres of BC Backlog Vacancies for various departments on direct recruitment basis.
Assistant Professors - 04 (BC-A-02; BC-B-01; BC-D-01)
PART-B (Regular): Applications in the prescribed format are invited online for the following Regular Vacancies of teaching positions for various Departments on direct recruitment basis.
Assistant Professors – 294:- OC- 118; SC-44, ST- 18; BC (A)- 21; BC (B)-28; BC (C)-03; BC (D)-21; BC (E)- 12; EWS-29.
The detailed Information of the above posts relating to qualification, experience, pay scales, reservation, link for submission of filled-in online application etc. can be obtained from the University website: www.andhrauniversity.edu.in. (or) https://recruitments.universities.ap.gov.in
The last date for submission of online application is 05:00 PM on **20.11.2023**. The last date for the submission of hardcopy of application along with the self-attested relevant documents is 05:00 PM on **27.11.2023**.
NOTE: 1) The above notification is issued in consonance with the directions given by a Division Bench of Hon'ble High Court of Andhra Pradesh in W.A.No.214; 251; 264; 267; 268; 272; 276; 277; 279; 282; 413 and 452 of 2021, dated: 11.07.2023 vide common order and subject to result of SLPs pending adjudication by Hon'ble Supreme Court against the said common orders. **2)** The University reserves the right to fill or not to fill any of the post(s) without giving any reason whatsoever.
Date:30-10-2023 Sd/- Registrar

ANDHRA UNIVERSITY - VISAKHAPATNAM - 530 003
RECRUITMENT NOTIFICATION
Recruitment notification for Associate Professor positions for BC Backlog and Regular Vacancies
(Employment Notification No. 3/AU/Associate Professor/Backlog-BC & Regular/2023, Dt. 30.10.2023)
PART-A (BC Backlog): Applications in the prescribed format are invited online for the following cadres of BC Backlog Vacancies for various departments on direct recruitment basis.
Associate Professors - 03 (BC-B-03)
PART-B (Regular): Applications in the prescribed format are invited online for the following Regular Vacancies of teaching positions for various Departments on direct recruitment basis.
Associate Professors – 130:- OC- 53; SC-20, ST- 08; BC(A)- 10; BC(B)-12; BC(C)-02; BC (D)-08; BC (E)-05; EWS-12.
The detailed information of the above posts relating to qualification, experience, pay scales, reservation link for submission of filled-in online application etc., can be obtained from the University website: www.andhrauniversity.edu.in (or) https://recruitments.universities.ap.gov.in
The last date for submission of online application is 05:00 PM on **20.11.2023**. The last date for the submission of hardcopy of application along with the self-attested relevant documents is 05:00 PM on **27.11.2023**.
NOTE: 1) The above notification is issued in consonance with the directions given by a Division Bench of Hon'ble High Court of Andhra Pradesh in W.A.No.214; 251; 264; 267; 268; 272; 276; 277; 279; 282; 413 and 452 of 2021, dated: 11.07.2023 vide common order and subject to result of SLPs pending adjudication by Hon'ble Supreme Court against the said common orders. **2)** The University reserves the right to fill or not to fill any of the post(s) without giving any reason whatsoever.
Date:30-10-2023 Sd/- Registrar

ముత్తంశెట్టిని ఆప్యాయంగా పలకరించిన సీఎం జగన్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విజయనగరం జిల్లా కంకటాపల్లి వద్ద జరిగిన ఘోర రైలు ప్రమాదంలో క్షతగాత్రులను పరామర్శించి, నేను ఉన్నానని భరోసా కల్పించడానికి సోమవారం వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా మాజీ మంత్రి, భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ముత్తంశెట్టి శ్రీనివాస్‌ను ఆప్యాయంగా పలకరించి సామాజిక బస్సు యాత్ర స్పందనను చూసి అభినందించారు.

చిన్నఅగ్రహారంలో రచ్చబండ నిర్మాణం

విశాలాంధ్ర - జీకేవీధి: అల్లూరి సీతారామరాజు యువజన రైతు మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అరకు పార్లమెంట్ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ వంపూరు గంగులయ్య, జీకేవీధి మండల మాజీ తెలుగు మహిళా అధ్యక్షురాలు ముక్కలి రాములమ్మ ఆర్థిక సహాయంతో చిన్నఅగ్రహారం గ్రామంలో రచ్చబండను నిర్మించనున్నట్లు అల్లూరి సీతారామరాజు యువజన రైతు మహిళా సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు ముక్కలి కళ్యాణి, గుంట బుజ్జిబాబులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బత్తుల మార్క్ రాజ్, కిల్లో రాంబాబు, మాజీ జిల్లా టిడిపి కార్యదర్శి ముక్కలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి ఫుల్లీ ఎలక్ట్రిక్ బీఎండబ్ల్యూ ఐ ఎక్స్ వన్ విడుదల

విశాలాంధ్ర - విశాఖ సిటీ: భారతదేశంలో మొట్టమొదటి ఫుల్లీ ఎలక్ట్రిక్ బీఎండబ్ల్యూ ఐ ఎక్స్ వన్ నేడు విడుదలైంది. దీనితో, విజయవంతమైన లగ్జరీ స్పోర్ట్స్ యాక్టివిటీ వెహికల్ - బీఎండబ్ల్యూఐ ఎక్స్ వన్- పెట్రోల్ డీజిల్ డ్రైవ్‌ట్రైన్‌లకు అదనంగా కొత్త ఎలక్ట్రిక్ అవతార్‌ను అందించే దాని విభాగంలో మొదటిది. కంప్లీట్లీ బిల్ట్-అప్ యూనిట్‌గా అందుబాటులో ఉంది. మొదటి ఫుల్లీ ఎలక్ట్రిక్ బీఎండబ్ల్యూఐ ఎక్స్1ని ప్రత్యేకంగా ఆన్‌లైన్‌లో షాప్ డాట్ బీఎండబ్ల్యూ డాట్ ఇన్ లో బుక్ చేసుకోవచ్చు. డెలివరీలు అక్టోబర్ నుంచి ప్రారంభమవుతాయి. బీఎండబ్ల్యూ గ్రూప్ ఇండియా అధ్యక్షులు విక్రమ్ పవాహ్ మాట్లాడుతూ, "సస్టెయినబిలిటీ మొబిలిటీలో మార్గదర్శకులుగా, బీఎండబ్ల్యూ గ్రూప్ ఇండియాస్ ఎలక్ట్రిక్ అఫెన్సివ్ సమయానికి ముందే ప్రారంభమైంది. లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ మార్కెట్లో మా విజయం మరియు నాయకత్వానికి పునాది సెగ్మెంట్‌లోని అత్యంత వైవిధ్యమైన ఎలక్ట్రిక్ పోర్ట్‌ఫోలియో ద్వారా ప్రశంసించబడిన శక్తివంతమైన ప్రాడక్ట్ స్ట్రాటజీపై నిర్మించబడింది.

పిల్లల కోసం హిమాలయ టూత్‌పేస్ట్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: భారతదేశపు ప్రముఖ వెల్‌నెస్ బ్రాండ్ హిమాలయ వెల్‌నెస్ కంపెనీ హిమాలయ కిడ్స్ టూత్‌పేస్ట్‌ను ప్రవేశపెడుతూ పిల్లల టూత్‌పేస్ట్ మార్కెట్‌లోకి అడుగు పెడుతున్నట్లు ప్రకటించింది. పిల్లల ఇష్టాలకు ప్రాధాన్యం ఇస్తూ ఈ టూత్‌పేస్ట్ - ఆరెంజ్, కూల్ మింట్, బబుల్ గమ్ వంటి మూడు ఉత్తేజకరమైన రుచుల్లో లభిస్తుంది. వ్యక్తిగత సంరక్షణ మార్కెట్‌లో బలమైన ఉనికి కలిగిన ఈ కంపెనీ ఇప్పుడు ఈ సరికొత్త టూత్‌పేస్ట్ ద్వారా సహజ సంరక్షణతో కూడిన సున్నితమైన, ప్రభావవంతమైన, సురక్షితమైన దంత సంరక్షణను పిల్లలకు అందిస్తామని తల్లిదండ్రులకు హామీ ఇస్తోంది. కఠినమైన రసాయనాల వినియోగాన్ని దూరం పెడుతూ కాలపరీక్షను తట్టుకొని నిలిచిన సహజ పదార్థాలు కలిగిన హిమాలయ కిడ్స్ టూత్‌పేస్ట్ సహజసిద్ధమైన క్యావిటీ సంరక్షణను అందిస్తుంది. ఇందులో ఎటువంటి అదనపు చక్కెర, కృత్రిమ రుచులు, ప్రిజర్వేటివ్స్ లేవు కాబట్టి ఇది పిల్లల ఆరోగ్యకరమైన నోటి సంరక్షణకు సురక్షితమైనదిగా నిలుస్తుంది.

యూటీఎఫ్ మండల మహాసభ

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: మండలంలో గల శారద నికేతన్ పాఠశాలలో యూటీఎఫ్ మండల మహాసభ జరిగింది. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ సిపిఎస్ /జిపిఎస్ మాకు అక్కర్లేదని ఓపిఎస్ ఒక్కటే ఉద్యోగ ఉపాధ్యాయులకు పదవి విరమణ తర్వాత లాభం చేకూరుస్తుందని అన్నారు. ఓల్డ్ పెన్షన్ స్కీమ్ సాధన కొరకు ఎలాంటి పోరాటానికైనా యుటిఎఫ్ సంఘ సభ్యులు అందరూ సిద్ధం కండి అని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓపీఎస్‌కే మా ఓటు అని అన్నారు. హామీ ఇవ్వకుండానే కేరళ, తమిళనాడు, కర్ణాటక తదితర రాష్ట్రాలలో ఉద్యోగ ఉపాధ్యాయుల పక్షాన ఓపీయస్‌ని ఏ విధంగా అమలు చేస్తున్నారో అదే విధంగా మన రాష్ట్రంలో కూడా ఓపీఎస్ ఇచ్చి తీరాలని డిమాండ్ చేశారు. మండల యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నికైంది. ఎన్నికల పరిశీలకులుగా జిల్లా కార్యదర్శులు కె రఘునాథ్, ఎం ధర్మారావులు ఆధ్వర్యంలో మండల యూటీఎఫ్ ఎన్నికలు జరిగాయి. అధ్యక్షులు ఆర్.పుండరీ, ప్రధాన కార్యదర్శి ఎస్ గోపి గత ఏడాది పాటు నిర్వహించిన కార్యక్రమాలను, సామాజిక ఉద్యమాలను పోరాటాలను ప్రధాన కార్యదర్శి నివేదికలో పొందుపరిచారు. గౌరవ అధ్యక్షులు అప్పల నాయుడు, అధ్యక్షులు యస్.రాజు, ప్రధాన కార్యదర్శి సీసా గోపి, కోశాధికారి కె.శ్రీనివాస మూర్తి, సహాధ్యక్షులు త్రినాధమ్, పి.ఈశ్వరమ్మ, ఆడిట్ కమిటీ ధనపతి సుబ్బారావు, రఘుమణి, దాసయ్య రాజేంద్ర ప్రసాద్, గణపతి సరణి, అవినాష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారులు వచ్చారు... వెళ్లారు....

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర - చోడవరం: చోడవరంలో అధికార వైసీపీ అండదండలతో దర్జాగా భూ కబ్జాలకు పాల్పడుతున్న దొరబాబులు అన్న విశాలాంధ్ర వరుస కథనాలు, సీపీఐ నాయకుల ఆందోళనలతో సోమవారం నుండి రెవెన్యూ అధికారుల్లో కదలిక మొదలయింది. చోడవరం - లక్ష్మీపురం రోడ్డులో అటవీ శాఖ పూర్వపు వెదురు డిపో ఎదుట గల కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాన్ని గుర్తించేందుకు స్థానిక తహశీల్దారు తిరుమల బాబు ఆధ్వర్యంలో ఆర్.ఐ., మండల సర్వేయర్, సచివాలయం సర్వేయర్, వి.ఆర్వో లు పరిశీలించారు. డ్రోన్, మెషిన్ సర్వేతో కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాన్ని ఖచ్చితంగా గుర్తిస్తామంటూ వెనుతిరిగారు. రెవెన్యూ అధికారులను ప్రసన్నం చేసుకోవడానికి భూ కబ్జా దారులు తహశీల్దారు కార్యాలయం వద్ద పైరవీలు మొదలు పెట్టారు. ప్రభుత్వ భూములు కబ్జా చేసే వారు ఎంతటి వారైనా ఉపేక్షించరాదని, భారీ వృక్షాలను తొలగించి ప్రభుత్వ వాల్టా చట్టాలను ధిక్కరించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా సమితి సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేస్తున్నారు.

సర్వీస్ నౌతో గీతం అవగాహన ఒప్పందం

విశాలాంధ్ర - మధురవాడ: ప్రపంచంలోని ఫార్చ్యూన్ 500 కంపెనీలలో ఒకటైన అమెరికాకు చెందిన టెక్నాలజీ కంపెనీ సర్వీస్ నౌతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సోమవారం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. గీతం ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు సమక్షంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, సర్వీస్ నౌ సంస్థ వర్క్‌ఫోర్స్ డవలప్‌మెంట్ డైరెక్టర్ జి.బాస్కర్ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా గీతం ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడానికి పరిశ్రమల అవసరాలకు తగిన విధంగా తమను తాము తీర్చిదిద్దుకోవడానికి ఈ తరహా ఒప్పందాలు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో గీతం జిసిజిసి డీన్ కమాండర్ గురుమూర్తి, గంగాధరన్, డీన్ ప్రొఫెసర్ సిహెచ్ విజయశేఖర్, ప్రొఫెసర్ బసవరాజు, గీతం సిఎస్ఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ శిరిష తదితరులు పాల్గొన్నారు.

"అంతన్నాడు... ఇంతన్నాడు..

నట్టేట్లో ముంచేసాడో ముత్యాలు నాయుడు.."

విశాలాంధ్ర - చోడవరం: ది చోడవరం సహకార చక్కెర కర్మాగారం (గోవాడ)లో పెండింగ్ బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ జనసేన నియోజకవర్గ ఇన్చార్జి పి.వి.ఎస్.ఎన్.రాజు ఆధ్వర్యంలో ఫ్యాక్టరీ గేటు వద్ద సోమవారం చెరకు సభ్య రైతులు ఆందోళనకు దిగారు. కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలు రూ.12 కోట్లు చెల్లించేందుకు ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలు నాయుడు, ప్రభుత్వ విప్ కరణం ధర్మ శ్రీలు గత నెలలో జరిపిన ఫ్యాక్టరీ మహాజన సభలో పోటీలు పడి మరీ వాగ్దానాలు చేసేసారని, ఇది జరిగి నెల రోజులు దాటుతున్నా నేతలు ముఖం చాటేస్తుండటంతో చెరకు రైతాంగం దిక్కు తోచని స్థితిలో ఆందోళనలో పడ్డారు. "అంతన్నాడు..., ఇంతన్నాడు..., నమ్మించి నట్టేట్లో ముంచేసాడో ముత్యాలు నాయుడు" అంటూ రైతాంగం పాడుకోవలసిందేనా అని నిలదీస్తున్నారు. తక్షణమే బకాయిలు చెల్లించాలని, రైతును రాజు చేసేందుకు అధికార ప్రభుత్వం అహర్నిశలూ కృషి చేస్తోందని ఊక దంపుడు ఉపన్యాసం ఇచ్చిన మంత్రి, ప్రభుత్వ విప్‌లు కనపడరేమి అని ప్రశ్నించారు. సత్వరమే బకాయిలను చెల్లించకపోతే రైతులతో కలిసి జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరాహారదీక్షలకు దిగుతామని హెచ్చరిస్తూ ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు.

స్పందన అర్జీలను త్వరితంగా పరిష్కరించాలి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: ప్రతి సోమవారం స్పందన కార్యక్రమంలో వచ్చే అర్జీల పరిష్కారం వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి వినతులు ఫిర్యాదులు స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ్ రాజ్, జెడ్‌పి సీఈవో పోలినాయుడు, సుజల స్రవంతి ఎస్డిసి కే.రమామణి కూడా వినతులను స్వీకరిం చారు. స్పందన కార్యక్రమానికి 445 దరఖాస్తులు ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించవలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా ఎస్పీ కే.వీ. మురళీకృష్ణ ఆదేశాలు జారీ చేశారు. నేటి పోలీసు స్పందన కార్యక్రమానికి 46 ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు మరియు చీటింగ్ తదితర ఫిర్యా దులు అందినట్లు ఎస్పి కార్యాలయ వర్గాలు తెలి పారు. ఫిర్యాదుదారులు సమస్యలను ఎస్పీ ముందు స్వేచ్ఛగా విన్నవించుకోగా, ఎస్పీ సాను కూలంగా స్పందించి, సంబంధిత పోలీసు అధికా రులతో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (క్రైమ్స్) పి.సత్యనారాయణరావు, ఎస్బి బి.లక్ష్మణ రావు పాల్గొన్నారు.

గ్రామీణ వికాస్ బ్యాంకు రూ.55వేల కోట్ల వ్యాపారం

ఆర్ఎం పి.చిరంజీవి వెంకటేష్

విశాలాంధ్ర - పాయకరావుపేట: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు రూ.55వేల కోట్ల వ్యాపారం చేసినట్లు ఆర్ఎం పి.చిరంజీవి వెంకటేష్ తెలిపారు. బ్యాంకు పాయకరావుపేట శాఖ నూతన భవనంలోకి మార్పును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖాతాదారుల సమావేశం నిర్వహించారు. ఆర్ఎం చిరంజీవి వెంకటేష్ మాట్లాడుతూ గత రెండేళ్లుగా బ్యాంకు వెయ్యి కోట్లుపైగా లాభాల్లో ఉన్నట్లు తెలిపారు. దేశంలోని 43 ప్రాంతీయ బ్యాంకుల్లో ఏపీజీవిబి మొదటి స్థానంలో ఉందని తెలిపారు. పాయకరావుపేట శాఖలో రూ.70కోట్లు వ్యాపారం చేసినట్లు తెలిపారు. పంట, స్వయం సహాయక సంఘాలకు, బంగారు, వాహన, వ్యాపార, వ్యవసాయ పనిముట్లు కొనుగోలు తదితర రుణాలు తక్కువ వడ్డీకి ఇస్తున్నట్లు తెలిపారు. డిపాజిట్లపై మిగితా బ్యాంకుల కంటే ఎక్కువ వడ్డీ ఇస్తున్నామన్నారు. పాయకరావుపేట శాఖలో ఖాతాదారుల కోరికపై లాకర్ సదుపాయం అందుబాటులోకి తీసుకొచ్చా మన్నారు.

పిఎంఎస్‌వై, పిఎంజెజెవై పథకాలు బ్యాంకు ద్వారా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్లు టి.ఆనంద్, వి.కాళీ మోహన్ ప్రసాద్, పి.సాయి కిరణ్, బ్యాంకు ఎంప్లాయిస్ అధ్యక్షులు రాజు, పాయకరావుపేట శాఖ మేనేజన్ ఎన్.రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో టీడీపీదే అధికారం

మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు

విశాలాంధ్ర - వి.మాడుగుల: 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో టిడిపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు అన్నారు. మాడుగుల ఘాట్ రోడ్డు జంక్షన్ వద్ద నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. నవంబర్ 1వ తేదీ నుంచి జరిగే బాబు షూరిటీ భవిష్యత్‌కి గ్యారంటీ కార్యక్రమం 45 రోజుల పాటు నియోజకవర్గంలో చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజల మద్దతు ఉన్న నాయకుడు రామానాయుడుకే టిక్కెట్ కేటాయించే విధంగా అధిష్టానం నిర్ణయం తీసుకుంటేనే మాడుగులలో పార్టీ జెండా ఎగురుతుందని అభిప్రాయపడ్డారు. నియోజకవర్గంలో సిటింగ్ ఎమ్మెల్యే, ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడును ఎదుర్కోవాలంటే రామానాయుడుకే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టీడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు అద్దేపల్లి జగ్గారావు, ఉండూరు దేముడు, గొల్లవిల్లి శ్రీరామ్మూర్తి, మజ్జి తాతబాబు, సుంకర సింహాచలంనాయుడు, భీశెట్టి శ్రీనివాసరావు, పెంటకోట జగన్నాధరావు, బి.లక్ష్మీ, రమణ, యలంశెట్టి ఈశ్వరమ్మ, కర్రి నాగమణి, బుజ్జిబాబు, వద్దే రాజ్‌కుమార్‌తో పాటు కొంత మంది జనసైనికులు పాల్గొన్నారు. మాడుగుల నియో జకవర్గం మాడుగుల మండలం వంటర్లపాలెం గ్రామం నుంచి వైసిపికి చెందిన 20 కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు సమక్షంలో టిడివిలో చేరారు. వంటర్ల పాలెం టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు చోడపల్లి శ్రీను వారి నాయకులు 20 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది.

నిజాన్ని గెలిపిద్దాం..వైసీపీ ప్రభుత్వానికి కనువిప్పు కలిగిద్దాం

విశాలాంధ్ర - చింతపల్లి: అధికార దర్పంతో అహంకారపూరితంగా వ్యవహరిస్తున్న వైకాపా అధినేత, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి కళ్ళు తెరిపించవలసిన తరుణం ఆసన్నమైందని తెదేపా అరకు పార్లమెంట్ కార్యనిర్వా హక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి, ఆ పార్టీ సీనియర్ నాయకులు పెదిరెడ్ల బేతాళుడు, చల్లంగి లక్ష్మణరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపు మేరకు ఆ పార్టీ శ్రేణులతో కలిసి ఆదివారం సాయం త్రం ఏడు గంటల సమయంలో కళ్ళకు గతలు కట్టుకుని చంద్రబాబు నాయుడుకు సంఘీభావంగా, వైకాపా ప్రభుత్వ

ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నిజం గెలవాలి, బాబు సంకెళ్లు బద్దలు కావాలి అవి జరగాలంటే వైయస్ జగన్మోహన్ రెడ్డికి కనువిప్పు కావాలి అంటూ నినాదాలు చేశారు. అదే క్రమంలో చౌదు పల్లి పంచాయతీ వాముగెడ్డ కొత్తూరు గ్రామంలో ఆ పార్టీ అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం ఆధ్వర్యంలో జగనాసర నియంతృత్వ పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని అన్నారు. తాజంగి పంచాయతీలోని బోయ పాడు గ్రామంలో తెదేపా మండల ఉపాధ్యక్షుడు ఆంద్రాబు లక్ష్మణ్ ఆధ్వర్యంలోనూ పార్టీ శ్రేణులతో కలిసి వైకాపా అరాచక పాలనపై విరుచుకుపడ్డారు. రాబోవు సార్వత్రిక ఎన్నికలలో వైకాపాకు తగిన గుణపాఠం తప్పదని వారు జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమాలలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు అరడా వీరబాబు, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, సోమేశ్వర రావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద్, రాధాకృష్ణ, సతీష్, రాజు, రామకృష్ణ, శివరాజ్, మధు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ త్రైమాసిక ఫలితాలు విడుదల

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ప్రైవేటు బ్యాంకింగ్ రంగంలో నిలకడగా రాణిస్తున్న ఐడీఎఫ్సీ ఫస్ట్ బ్యాంక్ క్యూ 2 ఫలితాలను విడుదల చేసింది. ఈ త్రైమాసికంలో ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ రూ.751.3 కోట్ల నికర లాభాలను ఆర్జించింది. గత ఆర్థిక సంవత్సరం క్యూ 2లో ఈ బ్యాంక్ రూ.556 కోట్ల నికర లాభాలను సంపాదించింది. అంటే గత క్యూ 2తో పోలిస్తే, ఈ క్యూ 2లో బ్యాంక్ నికర లాభాల్లో 35 శాతం వృద్ధి నమోదైంది. ఈ త్రైమాసికంలో ప్రైవేట్ రంగంలోని ఈ ఐడీఎఫ్సీ ఫస్ట్ బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం రూ. 3,950.2 కోట్లకు చేరుకుంది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఈ బ్యాంక్ రూ.3,002.2 కోట్ల నికర వడ్డీ ఆదాయం పొందింది. అంటే గత క్యూ 2 తో పోలిస్తే, ఈ క్యూ 2లో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 31.6 శాతం వృద్ధి నమోదైంది. అలాగే, 2023, సెప్టెంబర్ 30తో ముగిసిన ఈ క్యూలో బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల విలువ రూ. 3,747.8 కోట్లుగా ఉంది. సెప్టెంబర్ 2023 త్రైమాసికం చివరినాటికి స్థూల నిరర్థక ఆస్తులు రూ. 3,747.8 కోట్లుగా ఉంది,

పాలవలసలో గడప-గడపకూ

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలం పాలవలస గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం సాయంత్రం గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా కార్యక్రమంలో భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా లబ్ధిదారులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఏ ప్రభుత్వం చేయలేని విధంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అడపా లవరాజు, ఆర్ఐ మణికంఠ, జడ్పిటిసి కోరాడ వెంకటరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, భీమిలి వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్ రౌతు శ్రీను, పాలవలస ఎంపిటిసి రౌతు శ్యామల వెంకట్రావు, సర్పంచ్ నాగోతి అచ్చియమ్మ నరసింహులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ వినియోగంతో అనర్థాలు

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్: అనకాపల్లి జిల్లా ఎస్ఈబి జాయింట్ డైరెక్టర్ విజయ భాస్కర్ ఆదేశాల మేరకు డ్రగ్స్ వినియోగంపై యువకులు, విద్యార్థులకు ఎస్ఇబి ఎస్సై కె.ఎస్.గణేష్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సోమవారం యలమంచిలి పట్టణంలో గల గీతాంజలి విద్యా సంస్థలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వాడినా, అమ్మినా జైలు శిక్ష పడుతుందన్నారు. విద్యార్థులు చాలా జాగ్రత్తగా ఉండాలని ఒక్కసారి డ్రగ్స్‌కి అలవాటు పడితే భవిష్యత్ ప్రశ్నార్థకమవ్వడంతో పాటుగా అనేక ప్రమాదాలు సంభవిస్తాయన్నారు. డిప్రెషన్, మతిస్థిమితం కోల్పోవడం, ఆందోళన వంటి మానసిక సమ్యలు వస్తాయన్నారు. విద్యార్థులు తమ పరిధిలో ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్టు అనుమానం వస్తే 14500 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.వి.ఎస్.ఈశ్వరదత్తు, ఎక్సైజ్ సిబ్బంది చంద్రరావు, కళాశాల అధ్యాపకులు శ్రీనివాస్, కరుణ, సి.హెచ్.లక్ష్మీ, దుర్గాప్రసాద్,పద్మ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు దండ కారుణ్య కళాశాల విద్యార్థి ఎంపిక



విశాలాంధ్ర - అరకులోయ: ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా అండర్ -17 బ్యాడ్మింటన్ పోటీలు విజయవాడలో వచ్చే నెల నవంబర్ 1 నుండి 8వ తేదీ వరకు మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో జరగనున్నాయి. ఈ పోటీలకు అరకులోయ దండకారణ్య కళాశాల విద్యార్థి అండర్ -17 విభాగంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యనభ్యసిస్తున్న విద్యార్థి కె .చక్రి వర్ధన్ పోటీలలో పాల్గొంటాడని కళాశాల ప్రిన్సిపాల్ పి.రాజు సోమవారం తెలిపారు. తమ కళాశాల నుండి జాతీయ స్థాయిలో బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొనడం తమ కళాశాలకు గౌరవంగా ఉందని ఆయన అన్నారు. ఈ పోటీలలో పాల్గొంటున్న విద్యార్థికి ప్రిన్సిపాల్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

అందరికీ ఆరోగ్యం జగనన్న సురక్ష సంకల్పం

విశాలాంధ్ర - పెందుర్తి: రాష్ట్ర ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు స్థానిక జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు అన్నారు.సోమవారం 95వ వార్డు 501 సచివాలయం లక్ష్మీపురం, గవరపాలెం ప్రాంతాలకు సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాన్ని లక్ష్మీపురంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాల ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్నారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులకు వచ్చినవారికి ప్రభుత్వమే ఉచితంగా వైద్య సేవలు అందించడంతోపాటు అవసరమైన వారికి మందులను ఇవ్వడం

అలాగే అవసరమైన మేరకు కంటి పరీ క్షలు, ఈసీజీ,రక్త పరీక్షలు,వంటి అవసరమైన పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోని ఆరోగ్యవంతులుగా జీవించాలని ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ దేవిశ్రీ,వార్డు స్పెషల్ ఆఫీసర్ తేజేశ్వరరావు,జీవీఎంసీ సివో కనకరత్నం,వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాళ్ళ దేవీ వెంకట గంగాధర్(పెద్ద),జోన్-8 జేసిఎస్ ఇంచార్జ్ మనలత జోబ్ దాస్(చిన్ని),పులమరశెట్టి లక్ష్మణ్,చిట్టిబోయిన వెంకటరమణ,చిట్టిబోయిన అప్పలరాజు,పెంటకోట శంకర్,లావణ్య,మరియు ఆర్పీ మహిళలు,సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్,ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

యోగా విద్యార్థులకు పతకాలను అందజేసిన ఎం.వి.ఆర్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: యోగా వలన శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని ప్రముఖ వ్యాపారవేత్త, ముత్యాల గార్మెంట్స్ ఇండస్ట్రీస్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం వి ఆర్) పేర్కొన్నారు. జిల్లాలోని చోడవరం నియోజకవర్గం కి చెందిన పతాంజలి యోగ సెంటర్ నందుగల విద్యార్థిని విద్యార్థులకు, జిల్లా యోగా సెంటర్ అధ్యక్షులు సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణా తరగతులలో ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థు లకు ఎం.వి.ఆర్ చేతుల మీదుగా పతకాలను, బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎం.వి.ఆర్ మాట్లాడుతూ, యోగా అనేది మన ప్రాచీన కాలం నుంచి అనాధిగా వస్తుందని, నిరంతరం యోగా చేయడం వలన మనలోని ఇమ్యూనిటీ పవర్ అమాంతం పెరుగుతుందన్నారు. శరీరంలోని అన్ని అవయవాలు సక్రమంగా, శక్తివంతంగా పనిచేసేందుకు ఈ యోగాసనాలు అనేవి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో యోగా గురువులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక ఎంవిఆర్ కార్యాలయం నందు సోమవారం చోడవరం నియోజవర్గం, చోడవరం మండలం పరిధికి చెందిన మైచర్లపాలెం గ్రామానికి చెందిన రామాలయ నిర్మాణ కమిటీ సభ్యులు ముత్యాల గార్మెంట్స్ ఇండస్ట్రీస్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావును కలిసి, కృతజ్ఞతలు తెలియజేశారు. ఆలయ నిర్మాణం కొరకు ఎంతో సేవలు అందించిన ఎం.వి.ఆర్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఆర్ యువసేన సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నీటి వనరుల అభివృద్ధి పనులు పరిశీలన

విశాలాంధ్ర - గాజువాక: జీవీఎంసీ పరిధిలో ఉన్న నీటి వనరుల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ అన్నారు. సోమవారం ఆయన ఆరవ జోన్ మింది, నాతయ్యపాలెం నీటి వనరుల అభివృద్ధి పనులను ఆంధ్రప్రదేశ్ గ్రీన్ కార్పొరేషన్ సీనియర్ ప్రాజెక్ట్ అసోసియేట్ శ్రీనివాస్‌లతో కలసి పరిశీలించారు. ముందుగా మింది ప్రాంతంలో 14.6 ఎకరాల స్థలంలో అభివృద్ధి చేస్తున్న నీటి వనరు ప్రదేశాన్ని పరిశీలించి చుట్టూ ఉన్న బండ్ దారిని సరి చేసి స్టోన్ పిచ్చింగ్ చేయాలన్నారు. నాతయ్యపాలెం నీటి వనరు ప్రదేశాన్ని పరిశీలించి నీటిలో 10 వేల గంబుషియా ఫిష్‌లను వేయాలని, ఆ బండ్ దారిని సరి చేసి చుట్టూ లైటింగ్‌ను ఏర్పాటు చేయాలని, నీటి వనరుకు వచ్చే ఎంట్రెన్స్ ప్రదేశాన్ని విశాలపరిచే పనులు చేపట్టాలని పర్యవేక్షక ఇంజనీర్ కె.వి.ఎన్ రవిను, గ్రీన్ కార్పొరేషన్ అసోసియేట్ శ్రీనివాసును కమిషనర్ ఆదేశించారు. అనంతరం జోన్ 6 బాల చెరువు రోడ్డును గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీర్ గోవిందరావు, ఆరవ జోనల్ కమిషనర్ సింహాచలం, కార్యనిర్వాహక ఇంజనీర్ ప్రసాద్ బాబు, ఉప కార్యనిర్వహక ఇంజనీర్ మాధవరావు, ఏసీపీ శ్రీలక్ష్మి, గాజువాక వైసిపి నాయకులు దేవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

ల్యాండ్ పూలింగ్ అర్హుల జాబితాలో జరిగిన అవకతవకలపై సిఐడి విచారణ జరిపించాలి

సీఎంఓ, సీఐడీ అధికారులను కోరిన పీలా

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : మండలంలోని ల్యాండ్ పూలింగ్ బాధిత రైతులకు న్యాయం చేయాలని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ అధికారులను కోరారు.గుంటూరు జిల్లా మంగళగిరిలో అనకాపల్లి మండలంలోని ల్యాండ్ పూలింగ్ బాధిత రైతుల జాబితాలో జరిగిన అవకతవకలు, అవినీతిపై సిఐడి విచారణ జరిపించాలని ఆయన సీఐడీ ఉన్నతాధికారులకు పిర్యాదు చేశారు.అంతకుముందు ల్యాండ్ పూలింగ్ బాధిత రైతులకు న్యాయం చేయాలని సీఎమ్ఓకి వినతీ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రత్యామ్నయ ప్లాట్లను కేటాయించాలని కోరారు.ల్యాండ్ పోలింగ్ లో మంత్రి గుడివాడ అమర్నాథ్ 200 కోట్లను దోచుకున్నారని ఆరోపించారు. అనకాపల్లి మండలంలో నిజమైన ల్యాండ్ పూలింగ్ బాధిత రైతులను ఆదుకోవాలి. జగనన్న కాలనీల పేరుతో చేపట్టిన ల్యాండ్ పూలింగ్ రైతుల జాబితాలో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు జరిగాయని అన్నారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ అండతో వైకాపా నాయకులు, రెవెన్యూ అధికారులు అర్హుల జాబితాలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడి, పేద ఎస్సీ ఎస్టీ,బీసీల భూములను దోచుకున్నారాని ఆరోపించారు. అనకాపల్లి మండలంలోని ల్యాండ్ పూలింగ్‌లో ఇన్సైడర్ ట్రేడింగ్ జరిగిందని, ప్రభుత్వము జీవో 72ను విడుదల చేయకముందే మంత్రి గుడివాడ అమర్నాథ్ బినామీలు రైతుల వద్ద బలవంతంగా భూములను లాక్కొన్నారాని ఆరోపించారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ కు చిత్తశుద్ధి ఉంటే నిజమైన ల్యాండ్ పూలింగ్ రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.అనకాపల్లి మండలంలోని మొత్తం 13వందల ఎకరాల భూమిని సేకరిస్తే అందులో 400 ఎకరాలు మంత్రి గుడివాడ అమర్నాథ్ బినామీలే ఉన్నారాని అన్నారు. ల్యాండ్ పోలింగ్ లో అవినీతిపై పలుమార్లు జిల్లా కలెక్టర్‌కి పిర్యాదు చేసినా మంత్రి గుడివాడ అమర్నాథ్ ఒత్తిడితో చర్యలు తీసుకోవలేదని లేఖలో పేర్కొన్నారు. వైకాపా నాయకులతో, రెవెన్యూ అధికారులు చేతులు కలిపి వందలాది ఎకరాలను గుడివాడ బినామీలకు కట్టబెట్టారాని, అర్హుల జాబితాలో భూముల లేని వైకాపా నాయకులు, దళారుల పేర్లు చేర్చి వారికి విలువైన ప్రాంతాల్లో ప్లాట్లను కేటాయించారాని పేర్కొన్నారు. ఈ 200 కోట్ల అవినీతిపై వెంటనే సిఐడి విచారణ జరిపించాలని పీలా గోవింద సత్యనారాయణ డిమాండ్ చేశారు.

ఆర్పీలు, వాలంటరీలు, గృహసారథులు, కన్వీనర్లు, కార్యకర్తలతో సమావేశం

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ కుమారి కళ్యాణ మండపంలో జీవీఎంసీ కో ఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో 91 వ వార్డు పాతగోపాలపట్నం 481 సచివాలయానికి సంబంధించి ఆర్పీలు, వాలంటరీలు, గృహసారథులు, కన్వీనర్లు, కార్యకర్తలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బెహరా భాస్కర రావు గారు మాట్లాడుతూ అక్కచెల్లెమ్మలకు దసరా దీపావళి సందర్భంగా పశ్చిమ నియోజక వర్గం సమన్వయకర్త ఎపి.ఎం.ఎస్.ఎం.ఇ.డిసి చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ చీరలు బహుమతిగా ఇవ్వడం జరిగిందని, అక్కా చెల్లెమ్మలకు చీరలు పంపిణీ చేస్తూ

ప్రియతమ నేత ఆనంద్ కుమార్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు సాగిస్తూ సొంత నిధులతో ఎన్నో కార్యక్రమాలు చేస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని ఈరోజు తన సొంత నిధులతో అక్క చెల్లెమ్మలకు చీరలు పంపిణీ కార్యక్రమం చేస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, రాబోయే ఎన్నికల్లో మనందరం మన అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ గారిని అఖండ మెజారిటీతో గెలిపించి మన జగనన్నకు బహుమతిగా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో 91వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, పొట్నూరి శంకర్రావు, ఓ అప్పలరాజు, బల్లంకి వెంకట్రావు, పసుపు రెడ్డి రమణ, రాము, మూర్తి, ఊటపల్లి గోవిందు, దేరెడ్ల సత్యనారాయణ రెడ్డి, కంపర కోటీశ్వర రావు, కంపర రామకృష్ణ, జివి రమణ, సంజీవరావు, గొడ్డు నాగరాజు, సురేష్, మనోహర్, బాలు, సి.ఓ. ఝాన్సీ, కన్వీనర్లు, ఆర్పీలు, ఆనంద్ కుమార్ స్టాఫ్ త్రినాథ్, తేజ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కిడ్నాప్‌కు గురైన చిన్నారిని కాపాడిన ఆటో డ్రైవర్

అభినందించిన నగర పోలీసు కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఆటో డ్రైవర్ సహాయంతో కిడ్నాప్‌కు గురైన 10 నెలల చిన్నారిని వెంటనే వారి తల్లితండ్రుల వద్దకు నగర పోలీసులు చేర్చారు. ఆదివారం ఉదయం 05 గంటల సమయంలో బైపల్లి నీలాద్రి అనే ఆటో డ్రైవర్ ఆర్కే బీచ్‌లో వాకింగ్ చేస్తుండగా 10 నెలల చిన్నారి ముగ్గురు వ్యక్తుల వద్ద ఏడుస్తూ అనుమానాస్పదంగా కనిపించడంతో, సదరు ఆటో డ్రైవర్ కు వారిపై అనుమానం వచ్చి వారిని ఆరా తీయగా, చిన్నారిని వదిలి ముగ్గురు పరిగెత్తడంతో అందులో ఒక వ్యక్తిని ఆటో డ్రైవర్ పట్టుకొని చిన్నారితో పాటు ఆ వ్యక్తిని మహారాణి పేట పోలీసు స్టేషన్‌కు అప్పగించడం జరిగిందని పోలీసులు వెల్లడించారు. ఆ సమయంలో నైట్ రౌండ్స్ ముగించుకొని స్టేషన్‌కు చేరుకున్న ఎస్.ఐ లక్ష్మి వెంటనే చిన్నారిని తీసుకొని ఆర్.కే బీచ్ వద్దకు వెళ్ళగా చుట్టుప్రక్కల చిన్నారి తల్లితండ్రుల కోసం గాలించగా, పాప కోసం వెతుకుతున్న వారి తల్లితండ్రులు కనిపించడంతో వారికి అప్పగించారు. అనంతరం కిడ్నాప్ చేయడానికి ప్రయత్నించిన వ్యక్తిని విచారించగా, వారు మొత్తం ముగ్గురనీ , రెండు రోజులు క్రిందటే విజయవాడ నుంచి విశాఖపట్నం వచ్చాం అని విచారణలో తెలిపారు. ఆ సమయంలో ఆర్కే బీచ్ వద్ద యాచకులైన ఒక కుటుంబాన్ని చూసి వారి 10 నెలల చిన్నారిని కిడ్నాప్ చేయాలనే ఉద్దేశంతో రెండు రోజులు పాటు వారిని గమనిస్తూ, అప్పటికే రెండు సార్లు ప్రయత్నించి, చివరిగా నిన్న తెల్లవారుజామున కిడ్నాప్ చేసి నోవేటల్ వైపు తీసుకువెళ్తున్న సమయంలో ఆటో డ్రైవర్ వారిని అపి గట్టిగా ప్రశ్నించడంతో అక్కడ నుంచి పరారు అయినట్లు తెలిపారు. అనంతరం మిగిలిన ఇద్దరి కోసం ముమ్మరముగా గాలించిన నగర పోలీసులు మరొక వ్యక్తిని నిన్న మధ్యాహ్నం అదుపులోకి తీసుకున్నామని, మరొక వ్యక్తి కోసం విస్తృతంగా గాలిస్తున్న నగర పోలీసులు తెలిపారు. చిన్నారిని కాపాడి తిరిగి తన తల్లదండ్రుల వద్దకు చేర్చిన ఆటో డ్రైవర్ బైపిల్లి నీలాద్రి ని నగర పోలీసు కమిషనర్ డా. ఏ.రవి శంకర్ తన కార్యాలయానికి పిలిచి అభినందించి, క్యాష్ రివార్డ్ మెమెంటో అభినందించారు.

రైలు ప్రమాద మృతులకు టీడీపీ నివాళులు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : రైలు ప్రమాదంలో మృతి చెందిన వారికి నివాళు లు అర్పిస్తూ సోమవారం రాత్రి టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నేతలు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, గండి బాబ్జి, టిడిపి నేతలు నజీర్, పాసర్ల ప్రసాద్ లు పాల్గొన్నారు. రైల్వే అధికారుల నిర్లక్ష్యం కారణంగానే తరచు రైలు ప్రమాదాలు సంభవిస్తున్నాయని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని మృతి చెందిన వారికి నష్టపరిహారం తక్షణం ఇవ్వాలని ఈ సందర్భంగా టిడిపి నేతలు డిమాండ్ చేశారు.

నాలుగు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

సిపిఎం పార్టీ ప్రజా ప్రతినిధులు ఐటీడీఏ ముందు ధర్నా

విశాలాంధ్ర - చింతూరు : విలీన నాలుగు మండలంలో నష్టపోయిన పంటను సర్వే చేసి వెంటనే నష్టం పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని సిపిఎం పార్టీ ప్రజాప్రతినిధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ప్రజా ప్రతినిధులు ఎంపీపీ. సర్పంచ్లు. ఎంపీటీసీలు ఆధ్వర్యంలో చింతూరు ఐటీడీఏ ముందు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విలిన నాలుగు మండలాల్లో ఎండిపోయిన వరి మిర్చి పొగాకు పత్తి పంటలను నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలి రైతులు వేసుకున్న పంటలు మొత్తం వర్షాలు లేక పూర్తిగా ఎండిపోయాయని అన్నారు. జగన్ ప్రభుత్వం ఇచ్చే నాలుగు నెలల పంట విత్తనాలు వల్ల అరకుర వర్షాలు పడిన పంట చేతికి రావడం లేదని వారన్నారు. పూర్తిగా వర్షాలపై ఆధారపడి వేస్తున్న ఈ ప్రాంత వాసులకు మూడు నెలల వచ్చే పంట విత్తనాలను అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనివల్ల రైతులు పూర్తిగా నష్టపోతున్నారని వారన్నారు. తక్షణమే జగన్ ప్రభుత్వం, స్పందించి వెంటనే నష్టపోయిన పంటలను సర్వే చేయించి రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఐటిడిఏ పిఓకి వినతి పత్రం అంద జేశారు ఈ కార్యక్రమంలో విఆర్ పురం ఎంపీపీ కారం, లక్ష్మి,, కూనవరం వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య, సర్పంచులు సరోజిని, బుచ్చమ్మ, వెంకమ్మ, శంకర్, ఎంపీటీసీలు అమ్మాజీ, జయసుధ, ముర్రం లక్ష్మి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ, మేకల నాగేశ్వరరావు, పల్లపు వెంకట్, పాయం సీతారామయ్య, నాయకులు కర్నాటి శ్రీనివాస్, నాగరాజు, బాబురావు, రమేష్, పిడగయ్య, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు

తరచూ విద్యుత్‌కు అంతరాయం

విశాలాంధ్ర - జీకేవీధి : కొయ్యూరు, జీకేవీధి, చింతపల్లి మండలాల గ్రామాలకు చింతపల్లి సబ్ స్టేషన్ నుండి పెదవలస 11 కెవి ఫీడర్ ద్వారా విద్యుత్ సరఫరా అందుతుంది. ఆ ఫీడర్లో ఏర్పడిన సాంకేతిక లోపం వలన బుదయాళ్ల పంచాయతీలో కొన్ని గ్రామాలకు గత వారం రోజులు ముందు వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ఈ అంతరాయనికి జీకేవీధి మండలంలో ఉన్న గ్రామాలైన సురవరం, పెదజాడుమూరు కొండ ప్రాంతంలో వెలుతున్న 11 కెవి(విద్యుత్ లైన్)పై అడవి పందుల వేటాడడం కోసం జిఐ వైర్లను ఎలక్ట్రికల్ లైన్ మీద దొంగతనంగా అమర్చడం వలన తరచుగా విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది. ఈ అంతరాయం అధిగమించండం కొరకు ఎలక్ట్రికల్ సిబ్బంది నిరంతరం లైన్ పెట్రోలింగ్ చేయడం జరుగుతుంది. ఈ క్రమంలో పైన అమర్చిన జిఐ వైర్లు చూడడం జరిగింది. వాటిని కనుక్కొని దానిని తొలగించడంతో విద్యుత్ అంతరాయం గత వారం రోజులు ముందే పరిష్కరించారమైంది. అలాగే అడవి పందుల ఎలక్ట్రికల్ వైర్ల ద్వారా వేటాడే ఈ విషయాన్ని జికేవీధి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ విధంగా అడవి పందుల కోసం విద్యుత్తు లైన్ ఏర్పాటు చేయడం వల్ల అడవికి జంతువులకే కాకుండా సామాన్య ప్రజలకు, విద్యుత్ కార్మికులకు కూడా ప్రాణాపాయమని, ఇలాంటి ఘటనలు మళ్లీ దిగితే వారి పైన తగిన క్రిమినల్ చర్యలు తీసుకోబడునని సూపరింటెండెంట్ ఇంజనీర్ విశాఖపట్నం వాఎల్.మహేందర్ నాథ్, హెచ్చరించారు.

జేఈ పై స్పందనలో ఫిర్యాదు

విశాలాంధ్ర - మునగపాక : మండలంలో నాగులపల్లి పంచాయతీ వార్డు నెంబర్ కర్రీ వాసు మండల జే.ఈ పై స్పందనలో ఫిర్యాదు చేశారు. నాగులపల్లి పంచాయతీ బి2 సచివాలయాల్లో నిర్మించిన రెండు ఆరోగ్య కేంద్ర భవనం, రెండవ సచివాలయ నూతన భవనం నూతనంగా ప్రారంభించారని కానీ ప్రోటోకాల్ ప్రకారం శిలా పలకాలపై ప్రోటోకాల్ సంబంధంలేని వ్యక్తుల పేర్లు ముద్రించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని శిలాఫలకాలు తొలగించి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం, ఆడారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీని పరిశీలించిన జెడ్పిటిసి

విశాలాంధ్ర - హుకుంపేట : జిల్లా పరి షత్ 15వ ఆర్థిక సంఘం నిధులతో రూ 3 లక్షలతో రంగశీల పంచా యతీ నందివలస గ్రామంలో

నిర్మిస్తున్న డ్రై నేజీని పరిశీలించిన జడ్పీటీసీ రేగం మత్స్యలింగం. గ్రామాలల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా గ్రామం ప్రజలు జిల్లా పరిష త్ చైర్మన్ గారికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తంగుల ముత్యాలమ్మ, అరకు వేలి మండలం కొత్త బాల్లుగూడ ఎంపీటీసీ స్వాభి రామమూర్తి, మాదల ఎంపీటీసీ స్వాభి రామచందుర్, స్థానిక నాయకులు మోహన్ దాసు తదితరులు పాల్గొన్నారు.

మండల సమస్యలపై వినతిపత్రం

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలో నెలకొన్న సమస్యలపై సోమవారం ప్రజాప్రతినిధులు సిపిఎం ఆధ్వర్యంలో చింతూరు ఐటిడిఏ పిఓ కావూరి చైతన్యకు వినతిపత్రాన్ని అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి పంట నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారాన్ని చెల్లించాలని, పెద్ద మట్టపల్లి నుండి కుందూలురు బిటి రోడ్డు,తెల్లంవారిగుడెం నుండి గుల్లేటివాడ బిటి రోడ్డు, పెద్దమట్టపల్లి నుండి బూరుగువాడ, ఉమ్మిడివరం నుండి గుర్రంపేట మిదుగా నూతిగూడెం వరకు.రామవరం నుండి కారంగూడెం వరకుకుందులూరు నుండి కుంజావారిగూడెం మిదుగా జల్లివారిగూడెం వరకుగొల్లగూడెం నుండి వి.పి.కుంట వరకు రోడ్ల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రములో కోరేమన్నారు. ఈ కార్యక్రమంలోఎం పిపి.కారం లక్ష్మీ ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ. మండల కార్యదర్శి సొయం చినబాబు. రేఖపల్లి సర్పంచ్ పూనెం సరొజిని.పెద్ద మట్టపల్లి సర్పంచ్ వెట్టి లక్ష్మీ .రామవరం సర్పంచ్ కారం బుచ్చమ్మ .ములకనపల్లి సర్పంచ్ సవలం మారయ్య .వడ్లాది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'నిజం గెలవాలి'లో భాగంగా మోకాళ్లపై నిరసన

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్ : స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు, నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరావు ఆదేశాల మేరకు నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా మాజీ ఎంపీపీ, పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షులు కొలుకులూరి విజయరామరాజు సోమవారం నాడు పులపర్తి ఎన్ హెచ్ 16పై నిరసన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏటికొప్పాక మాజీ సర్పంచ్ కాంద్రకోట చిరంజీవి,మాజీ ఎంపిటిసి పూడి రామకృష్ణ, పిఎస్ఆర్ పేట యూత్ లీడర్ ఎడ్ల చిన్న బాబు,ఎడ్ల నారాయణరావు, మొగ్గ బాబురావు, తోట వెంకటి, కంబాల శ్రీను, కొసిరెడ్డి వెంకటేశ్వరరావు, మొగిలి రమణ, బయ్యవరం మాజీ సర్పంచ్ గెంజి శ్రీనివాసరావు,పులి దేవుళ్ళు, సిద్ధ రమణ, పొందలి కనక తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర హాకీ పోటీలలో ఏపీ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన యలమంచిలి క్రీడాకారులు

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్ : హాకీ ఇండియా మొదటి సారిగా చెన్నైలో అక్టోబర్ లో నిర్వహించిన సబ్ జూనియర్ మెన్ సౌత్ జోన్ పోటీలలో హాకీ ఆంధ్రప్రదేశ్ 3 వ స్థానం సాధించింది. ఆంధ్రప్రదేశ్ హాకీ జట్టులో యలమంచిలి హాకీ క్రీడాకారులు వందూరి భరత్ కొఠారు సూర్యలు ఎంపికై రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించారని, ఈ జట్టుకు యలమంచిలి సీనియర్ హాకీ క్రీడాకారులు రవికుమార్ కోచ్ గా వ్యవహరించి జట్టును విజయపథంలో నిలిపారని అసోసియేషన్ సభ్యులు సోమవారం నాడు తెలిపారు. మొదటి సారి ప్రాతినిధ్యంలోనే ఆంధ్రప్రదేశ్ జట్టుకు విజయం రావడం, ఆ జట్టులో యలమంచిలి క్రీడాకారులుండడం పట్ల స్థానిక హాకీ సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేసారు.

జగనన్నకు చెబుదాం అర్జీలు సత్వరమే పరిష్కరించాలి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : జగనన్నకు చెబుదాం అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి, సత్వరమే పరిష్క రించాలని జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జగన న్నకి చెబుదాం కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చే అర్జీలను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని అధి కారులను ఆదేశించారు. ప్రజల నుండి విజ్ఞప్తులు వచ్చినపుడు సకాలంలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జగనన్నకి చెబుదాం కార్యక్రమం లో వచ్చే ప్రజా సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అవసరమైతే వ్యక్తిగతంగా తనిఖీ చేసి సంతృప్తికరంగా పరిష్కార మార్గం చూపించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో రెవెన్యూ శాఖ కు సంబంధించి 106, జి వి యమ్ సి సంబంధించి 32, పోలీసు శాఖ కు సంబంధించి 15, ఇతర శాఖలకు సంబంధించి 63, మొత్తంగా 216 విజ్ఞప్తులు అందాయి.ఈ కార్య క్రమంలో డిఆర్ఓ., కె.మోహన్ కుమార్. ఆర్డిఓ., హుస్సేన్ సాహెబ్, పోలీస్, మున్సిపల్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అల్లాడ జగన్నాథరావు చారిటబుల్ ట్రస్ట్ తరపున లాప్‌టాప్ బహుకరణ

విశాలాంధ్ర - నర్సీపట్నం : నర్సీపట్నంలో గల స్థానిక నారాయణ హైస్కూల్లో చదువుతున్నటువంటి రుత్తల రోహిణి ఏడవ తరగతి విద్యార్థినికి అల్లాడ జగన్నాథరావు చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అల్లాడ సురేష్ ప్రోత్సాహక బహుమతిగా నారాయణ స్కూల్ ప్రిన్సిపల్ చేతుల మీదుగా బహుకరించడం జరిగింది ఈ

కార్యక్రమంలో సురేష్ మాట్లాడుతూ అల్లాడ చారిటబుల్ ట్రస్ట్ తరపున ప్రతి ఏడాది ప్రతిభ కనబరిచినటువంటి విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సాహక బహుమతిగా లాప్ టాప్ అందించడం జరుగుతుందని అదేవిధంగా ఈ ఏడాది ఏడవ తరగతి చదువుతున్నటువంటి రోహిణి అనే విద్యార్థిని మా సంస్థ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని ఈరోజు నారాయణ స్కూల్ ఆవరణలో ప్రిన్సిపాల్ వారి చేతుల మీదగా బహుకరించడం జరిగిందని తెలియజేశారు మా సంస్థ యొక్క ఆశయాలు వేద విద్యార్థులను ప్రోత్సహించడం ప్రతిభ కనబరిచినటువంటి విద్యార్థులను ఎంపిక చేసి ప్రతి ఏడాది లాప్ టాప్ బహుకరిస్తున్నామని తెలిపారు. నారాయణ హై స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించే అల్లాడ చారిటబుల్ ట్రస్ట్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో హరి చారిటబుల్ ట్రస్ట్ అధినేత పంచాడ హరినాథ్, జనసేన రూరల్ అధ్యక్షుడు ఉడి చక్రవర్తి, మోపాడ చిరంజీవి, మట్ట సూర్యనారాయణ, నారాయణ అధ్యాపకులు పాల్గొన్నారు.

కుంచంగి ఎస్సీ కాలనీలో సమస్యలు పరిష్కరించాలి

స్పందనలో కలెక్టర్‌కు ఫిర్యాదు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : జిల్లా ప్రధాన కేంద్రంలో గల మండలంలో కుంచంగి ఎస్సీ కాలనీలో ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పరిష్కారానికి నోచుకోని సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలని కోరుతూ కాలనీవాసులు సోమవారం స్పందనలో కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు చింతాడ శంకర్రావు, జి. గణేశ్వరరావు, ఎం. అప్పారావు తదితరులు మాట్లాడుతూ.కుంచంగి గ్రామము, ఎస్.సి. కోలనీలో400 మంది జనాభా జీవిస్తున్నామని మా ఎస్.సి. కోలనీలో సుమారుగా 43సంఎఎల వాటర్ ట్యాంకు మంచి నీటి సరఫరాకు నిర్మించినట్లు తెలిపారు.హుడ్ హుడ్ గుర్తై శిధిలావస్తకు చేరింది. వాటర్ ట్యాంక్కు ఉన్నటువంటి డోర్లు శిధిలావస్తలో ఉ వాటర్యాంక్ గోడలు బీటలు వారి నీరు చిమ్మడంతో కరెంట్ షాక్కు గురవడం జరుగుతుంది. ఏడు సంవత్సరాలుగా మా గ్రామ, మండల సబంధిత అధికారులకు చాలాసార్లు ఫిర్యాదు కూడా చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ ఏ ఒక్కరూ దీనిపై స్పందిచకపోగ, మేము త్రాగు నీటి కొరకు చాలా పడుతున్నామని తెలిపారు. దీనికి తోడు స్.సి. కోలనీలో నీరు కలుషితమైనది. ఈ నీటిని త్రాగడం వల్లమా సులకు కిడ్నీ , గుండె సబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు. మా కోలనీలో రహదారిపైన ఉన్న మురుగునీటి కాలువను త్రవ్వించి సుమారుగా మూడు నెలలు కావస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో మా కాలనీ వాసులు రాక పోకలకు చాలా గురవుతున్నారు. ఈ కాలువలో చిన్నపిల్లలు కూడ పడిపోవడం జరుగుతుంది. గతంలో లో వేసిన మంచినీటి చేతి బోరు కూడా పాడైపోయినందున, దీనిని బాగుచేయమని ఎన్నిసార్లు రులకు చెప్పిననూ పట్టించుకోలేదు. అలాగే మా గ్రామంలో ఉన్న శ్మశాన వాటికలో ప్రభుత్వం ఎలాంటి సదుపాయాలు సమకూర్చలేనందున శ్మశాన వాటికలో బోరు, షెడ్, కరెంటు, రోడ్డు, శ్మశానము చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని మా సమస్యలను వారు కలెక్టర్ ను కోరారు.

అగ్ని ప్రమాదానికి గురైన పాత మున్సిపల్ ఆఫీస్ గొడోన్

విశాలాంధ్ర - నర్సీపట్నం : నర్సీపట్నం పాత మున్సిపల్ కార్యాలయం వెనుక ఉన్న గోడౌన్ అగ్నిప్రమాదానికి గురైంది . సోమవారం సాయంత్రం సంభవించిన అగ్ని ప్రమాదంలో గోడౌన్ లో ఉంచిన సామాగ్రి అగ్నికి ఆహుతి అయింది. నష్టం వివరాలు పూర్తిస్థాయిలో అంచనా వేయలేదు .నర్సీపట్నం మున్సిపాలిటీలో పారిశుధ్య అవసరాల కోసం వినియోగించే బ్లీచింగ్, సున్నం, చీపురులు, దోమల నియంత్రణకు వినియోగించే ఆయిల్ ఈ గోడౌన్ లో నిలువ చేశారు. ఇవన్నీ అగ్ని ప్రమాదంలో కాలిపోయాయి. అగ్ని ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ ఆఫీసర్ స్వామి అధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది. మంటలను అదుపులోకి తీసుకువచ్చారు సంఘటన స్థలాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ రవి, సందర్శించి, పరిశీలించారు . మున్సిపల్ చైర్పర్సన్ సుబ్బలక్ష్మి అగ్నిప్రమాదం జరిగిన తీరుపై అరా తీశారు. కార్మికులకు అందించకుండా, వినియోగించకుండా ఎంత కాలంగా ఇందులో భద్రతలేని ఇలాంటి ప్రదేశంలో సామాగ్రిని ఎలా నిల్వా చేశారని ప్రశ్నించారు.

సామాజిక సాధికార బస్సుయాత్రలో అపశృతి

వైకాపా బస్సు యాత్రకు వెళ్తూ కొక్కిరాపల్లి ఘాటీలో బొలెరో బోల్తా

పలువురు గిరిజనులకు తీవ్ర గాయాలు- క్షతగాత్రులను వివిధ ఆస్పత్రులకు తరలింపు

విశాలాంధ్ర - చింతపల్లి : వైకాపా ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన సామాజిక సాధికార బస్సుయాత్రకు ఆదిలోనే అపశృతి చోటుచేసుకుంది. సోమవారం అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో నిర్వహించ తలపెట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర సభకు తరలి

వెళ్తున్న వాహన శ్రేణిలో బలవం పంచాయతీకి చెందిన 15 మందితో వెళ్తున్న బొలెరో వ్యాను జి మాడుగుల మండలం కొక్కిరాపల్లి కొండ రహదారిలో అదుపుతప్పి బోల్తా పడిన సంఘటనలో పలువురు గిరిజనులకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రాథమికంగా అందిన వివరాల ప్రకారం చింతపల్లి మండలం మారుమూల బలవం పంచాయితీ పరిధిలోని గిరిజనులు సామాజిక సాధికార బస్సుయాత్ర సభకు 15 మంది బొలెరో వాహనంలో కోరుకొండ కేంద్రం నుంచి పాడేరు వెళ్తున్న క్రమంలో బొలెరో వ్యాను బోల్తా పడిన ఘటనలో తీవ్ర గాయాలు అయ్యాయి. సామాజిక సాధికార బస్సుయాత్ర సభకు తరలి వెళ్తున్న వైసిపి కార్యకర్తలు 108 వాహనానికి సమాచారం అందించి గాయాల పాలైన క్షతగాత్రులను చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. చింతపల్లి ఏరియా ఆసుపత్రి వైద్యాధికారులు క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించి తీవ్ర గాయాలైన వ్యక్తులను మెరుగైన వైద్యం కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయలై పరిస్థితి విషమంగా ఉన్న వారిని మెరుగైన వైద్యం నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి తరలించారు.

మహాత్మ గాంధీ కళలుకన్న గ్రామ స్వరాజ్యం సిఎం జగన్‌తోనే సాధ్యం

విశాలాంధ్ర - హుకుంపేట : మహాత్మ గాంధీ కళలుకన్న గ్రామ స్వరాజ్యం సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన లోనే సాధ్యపడిందని, సచివలయ వ్యవస్థ దేశానికే ఆదర్శమని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండలంలోని మట్టు జోరు పంచా యితీ కేంద్రాంలో సోమవారం నూత నంగా నిర్మించిన గ్రామ సచివలయ కేంద్రాం ప్రారంబోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గోని స్థానిక నాయకులతో కలిసి శిలాపల కను అవిస్కారించి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామ స్థాయి లోనే అందరికి సంక్షేమ పథకాలు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ తీసుకువచ్చి కోట్ల రూపాయలు వెచ్చించి సచివా లయ భవనా నిర్మాణాలు చేపట్టిం దని అన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా గిరిజనులకు పథకాలు అం దించడమే కాకుండా సమస్యలు సత్వర పరిస్కారాలు అవుతుందని, దీంతో గిరిజనులకు మేలు జరిగింద న్నారు. ఈ సచివాలయ వ్యవస్థ దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. గతంలో ఏ సమస్య తలే త్తిన,ఏ పని చేయాలన్న మండల కేంద్రాంలో వెల్లి అనేక అవస్తలు పడు తు పనులు చేసుకునే వారని జగన్ ప్రభుత్వంలో సచివలయ వ్యవస్థల ద్వారా సమస్యలకు చెక్ పడింద న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కూడా రాజుబాబు,పార్టీ రాష్ట్రా కార్యదర్శి జర్సింగి సూర్యనారా యణ, పంచాయతీరాజ్ డిఈ అర్ రామం, ఎంపిడీవో వెంకటరావు, పం చాయతీరాజ్ ఏఈ ఎస్ సంజీవ రావు, పార్టీ జిల్లా ఉపాధ్యాక్షుడు పాంగి సింహా చలం, మండల అధ్య క్షుడు గెమ్మెలి కొండబా బు,కల్చరల్ విభాగం జిల్లా అధ్యక్షుడు దిలిఫ్ కుమార్,జేసీయస్ మండల ఇంచార్జీ కే.రామకృష్ణా, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మెన్ ఎస్. కొండల రావు,మండల పార్టీ ఉపాధ్యాక్షుడు చిన్నబ్బి, స్థానిక సర్పంచ్లు సీదరి సాంభ, కాకరి బొంజుబాబు,ఎంపిటీసీ పరదాని భీమలింగేశ్వరరావు, నాయకులు చిన్నయ్య. రాంబాబు, జయరామ్ తదితరులు పాల్గోన్నారు.

పారదర్శకంగా సివిల్స్ ఉచిత శిక్షణ ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు : పారదర్శకంగా సివిల్స్ ఉచిత శిక్షణ ఇంటర్వ్యూలు నిర్వ హించామని ఐటిడి ఏపిఓ వి.అభిషేక్ తెలియ జేసారు. సివిల్స్ ఉచిత శిక్షణకు రెండు విడతలలో నిర్వహించిన రాత పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన

156 మంది అభ్యర్థులను ఇంటర్వ్యూకు ఎంపిక చేసామని తెలియజేసారు. ఈ నెల 29, 30 తేదీలలో ఐటిడి ఏ కార్యాల యంలో ఇంటర్వ్యూలు నిర్వహించామన్నారు. ఆల్ ఇండియా రేడియో రిటైర్డ్ అదనపు సంచాలకులు అనంత పద్మనాభరావు, మేఘాలయా రిటైర్డ్ అదనపు డిజిపి, పి.హెచ్.పి.రాజు మొదటి రోజు 95 మంది అభ్యర్థులు, రెండవ రోజు 55 మంది ఇంటర్వ్యూకు హజరయ్యారని పేర్కొన్నారు. వీరిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 50 అభ్యర్థులను ఎంపిక చేసి నవంబరు మొదటి వారంలో విశాఖలోని వేపగుంట యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో శిక్షణ అందిస్తామన్నారు. శిక్షణకు ఎంపికైన అభ్యర్థులు ఐటిడిఏ అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకుని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు.

175 స్థానాలు కైవసం చేసుకోవడమే సామాజిక సాధికార బస్సు యాత్ర లక్ష్యం

విశాలాంధ్ర - చింతపల్లి : రాబోవు సార్వత్రిక ఎన్నికలలో 175 నియోజక వర్గాలలో వైకాపా అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రూపకల్పన చేసిన సామాజిక సాధికార బస్సు యాత్ర కు స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య,. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలు దురియా పుష్పలత, ఆ పార్టీ మండల అధ్యక్షుడు మోరి రవి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని పంచాయతీల సర్పంచ్లు, ఎంపీటీసీలు, పంచాయతీల వార్డు సభ్యులు, నామినేటెడ్ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో ఏర్పాటుచేసిన వాహన శ్రేణితో అధిక సంఖ్యలో బయలుదేరారు. వైకాపా అల్లూరి జిల్లా అధ్యక్షురాలు, పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ బస్సు యాత్ర కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు అల్లూరి జిల్లా నలుమూలల నుంచి వందల సంఖ్యలో వాహనాలు పాడేరుకు పయనమయ్యాయని, మన్యంలో ప్రతిపక్షాలు కాలగర్భంలో కలిసిపోయేలా పాడేరులో బస్సు యాత్ర సభ నిర్వహించడం కార్యకర్తలందరికీ ఎంతో ఉత్సాహం కలిగిస్తుందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీలు ఇప్పటికైనా విమర్శలు పక్కనపెట్టి వైసిపి ప్రభుత్వం

చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిపుచ్చుకోవడంతోపాటు గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో. స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మీరా, స్థానిక ఎంపిటిసి సభ్యురాలు దాసరి ధారలక్ష్మి, చిందాడ జయలక్ష్మి, మీనా కుమారి, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, పంచాయతీ వార్డు,సభ్యులు కామాక్షి, రాణి, నాయకులు మత్య రాజు, మత్య లింగం, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.